# భ్రమరం

పులాపు బాలకేశవులు



ఇరవై రోజుల్నుండి కపిల్ జాడలేదు. కాలం కరిగిపోతోంది గానీ ఒక్క ఉత్తరమైనా రాయలేదు. నాకెందుకో అనుమానం వేస్తున్నది. ఏ పనీ చేయబుద్ధి కావటం లేదు. ఉదయాన్నే విజయ్‌ని అడిగాను 'కపిల్ వెళ్ళి ఎన్నాళ్ళయింది?' అని. 'విలాస పురుషుడు గదా! వాళ్ళ ఊరి నుండి మరో ఊరు వెళ్ళుంటాడు' అన్నాడు విజయ్. సెలవెట్లా దొరుకుతుందంటే మెడికల్ సర్టిఫికేట్ పెడతాడులే అని చెప్పి విజయ్ ఆఫీసుకెళ్ళాడు. వెంటనే నాకు కపిల్ గురించిన ఆలోచనలు చుట్టుముట్టాయి.

మింటూకి టైఫాయిడ్ జ్వరం తగిలింది. 'అదే తగ్గుతుందిలే...' అని చాలా భరోసాగా క్యాంపు వెళ్ళాడు విజయ్. ఆఫీసు పనంటే విజయ్‌కి అంత శ్రద్ధ. కాని జ్వరం తగ్గలేదు. నాకు కంగారు పెరిగింది. ఆ రోజుల్లోనే కపిల్ మా ఇంటికి వస్తూ పోతూ ఉండేవాడు. అతనితో నేను ఎక్కువగా మాట్లాడేదాన్ని కూడా కాదు. అయినా ఆయన ఊళ్ళో లేరు గనుక మింటూని ఆసుపత్రికి తీసుకెళ్ళడం, అవసరమైతే రాత్రంతా వాడి దగ్గర జాగరణ చేయడం లాంటి పనులు చేసేవాడు కపిల్. అతని సమక్షంలో ఎంత సమయమైనా ఇట్టే గడిచిపోయేది. మాటల సందర్భంలో తానొక భూస్వామి కొడుకుననీ, పెళ్ళి కానందువల్ల కాలక్షేపం కోసం కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాననీ చెప్పాడు. మా వారికి ఎప్పట్నుంచో మంచి ప్రాణ స్నేహితుడట!

కపిల్ ఎత్తయిన విగ్రహం మాట్లాడేటప్పుడు చక్రాల్లా తిరిగే అతని కళ్ళు ఎవరినైనా ఇట్టే ఆకర్షిస్తాయి. అందుకే నాకు తెలియకుండానే నా



## అలాంటిదేమీ లేదు

'హనుమాన్ జంక్షన్'తో తెలుగు సినీ రంగానికి పరిచయం అయిన అందాల భామ స్నేహ 'రోజాపూలు' చిత్రంలో నటించిన శ్రీరామ్ (శ్రీకాంత్)తో ప్రేమలో పడింది. వీరిద్దరూ 'ఏప్రిల్ మాధత్తిల్' అనే తమిళ చిత్రంలో కలిసి నటించారు. ఈ సమయంలోనే వీరి ప్రేమ ముదిరి పాకన పడిందని త్వరలో వివాహం చేసుకోబోతున్నారని చెన్నై వర్గాల భోగట్టా. విశేషం ఏమిటంటే శ్రీరామ్, స్నేహ ఇద్దరిదీ మాతృభాష తెలుగు. స్నేహ మాత్రం హీరోయిన్లు రొటీన్‌గా చెప్పే డైలాగ్‌నే వల్లించి అదంతా కేవలం రూమర్స్ అంటోంది.

మనసులో అతను చాలా అందగాడనే అభిప్రాయం ఏర్పడింది. ఇహ మా పిల్లలిద్దరికీ అతనే లోకం. ఒక రోజు నేను, విజయ్ పిల్లలకు బట్టలు కొందామని షాపింగ్‌కు బయలుదేరాం. మధ్యలో 'హలో' అంటూ కలిశాడు కపిల్. షాపులోకెళ్ళి పిల్లల బట్టలు చూస్తూనే 'ఈ చీర ఖరీదెంత?' అని ఒక కంచిపట్టు చీరవైపు చూపించి షాపువాణ్ణి అడిగాను. వెంటనే 'పిల్లల బట్టలు కొంటానికా లేక నీ చీరల సెలక్షనుకా మనం వచ్చింది?' అంటూ కసిరాడు విజయ్. అంతలో యజమాని వచ్చి 'కొనాల్సిన పని లేదు సార్... చూడండి' అన్నాడు. 'మీకు తెలియదులెండి ఈ ఆడవాళ్ళ విషయం. చీరలు, నగలు చూస్తే వాళ్ళు మైమరచిపోతారు' అన్నాడు విజయ్ కోపంగా.

నా ముఖం అవమానంతో ఎర్రగా కందిపోయింది. ఇంకేమైనా కావాలా? అంటూన్న విజయ్‌కి సమాధానం చెప్పకుండా నడిచి బయటికెళ్ళాను. మా సీరియస్‌నెస్‌ని చూసి విజయ్‌తో 'వస్తాను భాయ్!' అంటూ విడిపోయాడు కపిల్. ఆ మర్నాడు విజయ్ ఆఫీసుకెళ్ళగానే 'వంటిల్లు' సర్దుకుంటున్నాను. ఎవరో 'వదినా' అన్నట్లుంటే వెనక్కి తిరిగి చూశాను. చేతిలో ఒక కవరుతో కపిల్! నన్ను ఇవతలికి రమ్మని పిలిచాడు. డ్రాయింగ్ రూమ్‌లో తాను తెచ్చిన పాకెట్టు విప్పి, షాపులో ఏ చీరనైతే మోజుపడ్డానో అదే చీర చూపించాడు. నా కోసమే తెచ్చానన్నాడు. నాకేమీ అర్థంకాలేదు. వొద్దన్నాను. ఆ చీర చూసినపుడు విజయ్ అన్న మాటలకు ఏడుపూ, కపిల్ నాకీ చీర తెచ్చినందుకు సంతోషమూ ఒక్కసారే వచ్చి కళ్ళవెంట నీళ్ళు తిరిగాయి.

"...ఓస్... పిచ్చిదానా! ఇంత మాత్రానికే ఏడుస్తారా ఎవరైనా?" అంటూ తన జేబుగుడ్డతో నా కళ్ళు తుడిచాడు కపిల్ అనునయంగా. తాను ఆ చీర విజయ్‌కి చెప్పే తెచ్చానన్నాడు. కపిల్ రాక వల్ల మా ఇంటి వాతావరణం మారిపోయింది. అతను లేని రోజు బోర్! నా జీవితం కూడా కొత్తగా ట్యూన్ చేసిన సంగీతపు చరణంలా ఉంది. దాదాపు కపిల్ మా ఇంట్లో సభ్యుడైపోయాడు. కపిల్ చాలా రోజులు కనిపించకపోయే సరికి పిల్లలూ, నేను ఎంతో వెలితిగా ఫీలయ్యాం. వాళ్ళ ఊరెళ్ళిన వాడు నెలా పదిహేను రోజులకు తిరిగొచ్చాడు. వస్తూ వస్తూ పిల్లలకు స్వీట్సు తెచ్చాడు. నేను కావాలనే కొంచెం బెట్టు చేశాను. నాకు దగ్గరగా వచ్చి "ఇదంతా కోపమేనా? నాతో అసలు మాట్లాడరా?" అన్నాడు.

"... మహా చెప్పారు లెండి! మీ ఊరు వెళ్ళిన దగ్గర్నుండి ఒక్క ఉత్తరమైనా రాయలేదు గానీ, ఇప్పుడు గుర్తొచ్చిందా?"

"... మధూ! ఉత్తరం రాయటానికి కూడా తీరలేదు. నా ఆరోగ్యం అసలు బాగా లేదు". కపిల్ అలా మొట్టమొదటి సారిగా నన్ను పేరుతో పిల్చాడు. నా మనసు దూదిపింజలా ఆకాశంలో విహరించింది.

"... ప్రతి రోజు నీవే గుర్తుకొచ్చేదానివి..." అంటూ నా చేయి పట్టుకున్నాడు. అతని కళ్ళలోని ఉద్వేగం, చేతులు కంపించటం స్పష్టంగా కనిపించింది. అతని ఆవేశం నాకర్థమైంది. "మీరెందుకు పెళ్ళి చేసుకోలేదు?" అన్నాను దృష్టిని మరల్చడానికి.

"నేను సిద్ధమే. కాని ఆమె ఒప్పుకోవాలిగా..."

'అంటే ఎవరినైనా ప్రేమించారా? అయినా మీకేమండీ దర్జాగా వుంటారు. పైగా ఆస్తిపరులు. ఏ అమ్మాయి అయినా కళ్ళకద్దుకుంటుంది'.

".... ఒక అందాలరాశిని ప్రేమించాను. ఆమెనే ఆరాధిస్తున్నాను".

"అయితే నాతో చెప్పండి... నేను మాట్లాడతాను".

"నేను చెబితే మీరేమన్నా అనుకుంటారేమో...!"

"భలేవారే... నేనేమనుకుంటాను? మీరు చెప్పండి."

"మధూ! నిన్ను తప్ప ఎవ్వరినీ పెళ్ళి చేసుకోలేను".

ఒక్కసారిగా విభ్రాంతినయ్యాను. అయినా ఏం మాట్లాడకుండా తల వంచుకున్నాను. ఊహించని పరిణామం. ఊపిరాడలేదు. 'నేనిద్దరు పిల్లల తల్లిని. వేరొకరికి భార్యను. నిన్నెట్లా పెళ్ళి చేసుకుంటాననుకున్నావ్? ఇది భారత దేశమనుకున్నావా? ఇంగ్లాండ్ అనుకున్నావా?

## ఆంధ్రావాలాలో రక్షిత

'ఇడియట్' చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అయిన కన్నడభామ 'పెళ్ళాం ఊరెళితే' చిత్రంతో మరో హిట్‌ను తన ఖాతాలో వేసుకొంది. దీనితో రక్షితకు అవకాశాలు భారీగా వచ్చిపడుతున్నాయి. ఇప్పుడు ఎన్టీఆర్‌తో 'ఆంధ్రావాలా' అనే చిత్రంలో నటిస్తోంది. ఈ చిత్రానికి పూరీ జగన్నాథ్ దర్శకుడు.





## పేరు మార్చుకుంటే...

*ఊర్మిళా మాటోండ్కర్‌కు ఈ సంవత్సరం అస్సలు బాగుండలేదని ఎవరో జ్యోతిష్కుడు చెప్పాడట. అప్పట్నుంచి తెగ భయపడిపోతోంది. పేరులో ఏదైనా అక్షరాన్ని పెంచడం కానీ లేదా తగ్గించడం కానీ చేస్తే ఏదైనా ఇంప్రూమెంట్ ఉంటుందనే ఆశ ఊర్మిళలో కలిగింది. దీనితో న్యూమరాలజిస్ట్‌కై వెతులాటలో పడింది. ఇంతకుముందు ఇలాగే డైమండ్ పెట్టుకోమని ఎవరో జ్యోతిష్కుడు చెప్పాడట. పూర్ ఊర్మిళ!(ఇంతకీ ఊర్మిళకు భయమెందుకో రామ్‌గోపాల్ వర్మ అంత్రామాలీతో ఏకంగా ఇంట్లోనే కంపెనీ పెట్టేస్తాడనా?)*

అసలు లోకం ఎలా ఆడిపోసుకుంటుందో ఆలోచించావా?" అన్నాను తేరుకుని.

"ఎవరు ఏమనుకున్నా నేను లెక్క చేయదల్చుకోలేదు. ఆఫ్టరాల్ రెండు మూడు రోజులనుకుంటారు. తర్వాత మర్చిపోతారు. వాళ్ళకిదే పని కాదుగా! అయినా నీకీ ఇంట్లో సుఖమేమైనా వుందా? ఎంత చాకిరీ చేసినా ఎప్పుడైనా విజయ్ మెచ్చుకున్నాడా? నిన్ను చూస్తే నాకు దుఃఖం వస్తుంది. అందమైన, సున్నితమైన శరీరం ఇలా రోజురోజుకీ వాడిపోతుంటే భరించలేను. నీ సౌందర్యం అడవి గాచిన వెన్నెలవుతూంటే చూడలేను. అందుకే నిన్ను నాతో తీసుకెళ్దామని నిర్ణయించుకున్నాను. నీవు నా ఇంట్లో ఏమీ చేయనక్కరలేదు. హాయిగా కావాల్సినంత మంది నౌకర్లతో డబ్బుతో కాలక్షేపం చెయ్యొచ్చు. ఓహ్! నీకేది కావాలంటే అది. ఒక రాణీలాగా బతకొచ్చు" అంటూ ఆవేశంగా చెప్పాడు.

".... మీకేమండీ! ఆగర్భ శ్రీమంతులు. మీకంతా కొత్తగానే ఉంటుంది. మధ్య తరగతి కుటుంబాల్లో అలాంటివన్నీ మామూలే. దీన్ని గురించి బాధపడడం. అవివేకం. పైగా మీకింకా నిండు జీవితం ముందుంది" అన్నాన్నేను.

"నేనిదంతా ఆలోచించాను. మీదే ఆఖరు నిర్ణయం. మీరు నా కోసం ఈ లోకం అనే అడ్డుగోడను పగులగొడ్తారో లేదో చూడాలి" అంటూ కపిల్ వెళ్ళాడు.

ఆ తర్వాత అతను మా ఇంటికి రావటమూ మాతో గడపటమూ తగ్గించాడు. మనసులో బాధపడుతున్నాడేమో? నేను పెట్టిన ప్రతి షరతుకు ఒప్పుకున్నాడు. పిల్లలిద్దర్నీ నాతో పాటు తీసుకెళ్తానన్నాడు. కాని నాలో సంఘర్షణ వదల్లేదు. పెళ్ళయినదాన్ని. భారతదేశ సంస్కృతిని, సాంప్రదాయాన్ని నరనరాల్లో జీర్ణించుకుని పెద్దయినదాన్ని. ఒకవైపు కపిల్ చూపే ప్రేమ, అతనితో జీవించబోయే విలాసమయ జీవితం, మరోవైపు విజయ్ నాపై వుంచిన నమ్మకం నాలో అంతర్యుద్ధాన్ని రేపాయి.

"ఈ మధ్య మీరు మౌనంగా వుంటున్నారు. ఏమీ బాగాలేదు" అన్నాను కపిల్‌తో.

"అవును ఆరోగ్యం బాగుండటం లేదు. మా అమ్మ కూడా ఈ ఉద్యోగం వదిలేసి రమ్మంటోంది" అన్నాడు సీరియస్‌గా.

కపిల్ వాళ్ళ ఊరెళ్ళుతున్నాడనే భావం కలిగేసరికి నాకు ఒక్కసారిగా గుండె గుబేలుమంది. నాకు తెలియకుండానే నేను అతనంటే ప్రాణంలా భావిస్తున్నాను. అతను లేని జీవితం వృధా అనిపించసాగింది. విజయ్ మాటలకు కోపం, విసుగు కలగటం మొదలెట్టింది. కపిల్ వచ్చి ఏ నిముషంలోనైనా తనతో తీసుకెళ్తే బాగుండుననిపించింది.

ఒకరోజు రాత్రి భోజనాలైనాక విజయ్, కపిల్ వాళ్ళ చిన్ననాటి సంగతులు చెప్పుకుంటున్నారు.

"కపిల్! మీ ఊళ్ళో అమ్మాయే దొరకలేదా నీవు పెళ్ళి చేసుకోడానికి?" అన్నాడు విజయ్ హఠాత్తుగా.

"నేను ఎవర్నీ చూడలేదు" కపిల్ సమాధానం.

"అది కాదు బ్రదర్! రెండేళ్ళ క్రితం అచల అనే అమ్మాయిని పెళ్ళి చేసుకోబోతున్నట్టు రాశావనుకుంటాను. ఆ విషయం ఏమైంది?"

"ఓ... అదా! ఆమెనెలా చేసుకుంటాను? జబ్బుచేసి బయట పడ్డాక ఎంత వికారంగా తయారైందో!" అన్నాడు తేలిగ్గా.

"మరి పెళ్ళయిన తర్వాత ఆ జబ్బు చేస్తే ఏం చేసేవాడివి? చూడూ... మధుకేమైనా జబ్బు చేసినా, లావు అయినా, కురూపి అయినా నేను వదిలేస్తానా? అన్నాడు విజయ్.

"నేను ఆ అమ్మాయిని పెళ్ళి చేసుకోలేదుగా?

## హాట్ పెయిర్

*బిపాసాబసుకు ముగ్గురు బాయ్‌ఫ్రెండ్స్ ఉన్నా, వారిలో జాన్ అబ్రహమ్-బిపాసాల మధ్య మాత్రం ప్రేమాయణం చాలా జోరుగా సాగుతోందట. వీరిద్దరికీ హాట్ పెయిర్ అవార్డు ఇవ్వచ్చని బాలీవుడ్ టాక్! ఒకే ప్రాణం రెండు శరీరాలుగా బిపాసా,జాన్‌లు అయ్యారని బాలీవుడ్ భోగట్టా. ఈ సెక్సీ హీరోయిన్, సెక్సీ హీరోల ప్రేమాయణం చాలా దూరం వచ్చిందనే విషయం బిపాసా మిత్రులు డినో, మిలింద్‌లకు తెలిసి జాన్ అబ్రహమ్‌పై నిప్పులు చెరుగుతున్నారట.*



ప్రేమ ఎన్నాళ్ళుంటుంది? అనే ఆలోచన నన్ను నిద్రపోనీయలేదు. పిల్లలు, విజయ్ ఆనందంగా నిద్రపోతున్నారు. నాకు మాత్రం నిద్ర రాలేదు. కపిల్‌పై నాకు కలిగిన ఆకర్షణ, ప్రేమ, విశ్వాసం సన్నగిల్లటం మొదలైంది. కళ్ళు తెరుచుకున్నా కలలొస్తున్నాయి. అందులో ఒకటి,

నేను బంగళా తలుపు దగ్గర నిల్చున్నాను. విభా, మింటూ లిద్దరూ ఏడుస్తూ నా ప్రక్కన నిల్చున్నారు. కపిల్ తలుపుకవతల నిలబడి "...వెళ్ళు ఇక్కడ్నించి. నీ అవసరం ఇక నాకు లేదు..." అంటున్నాడు.

"నిన్ను నమ్ముకుని భర్తనొదిలేసి వచ్చినదాన్ని. ఇప్పుడీ ఇద్దరు పిల్లల్ని తీసుకొని ఎక్కడికని వెళ్ళను?" అంటూ అర్థిస్తూ నిలబడ్డాను.

"నువ్వు ఎలాంటిదానివి కాకపోతే భర్తనొదిలేసి హుషారుగా వస్తావు? అలాంటి నీతో జీవితమంతా ఎలా గడుపుతాననుకున్నావ్? నాకూ పెళ్ళీ పిల్లలు కావాలి. అదిగో! ఈ డబ్బు తీసుకుని వెళ్ళిపో. నా వెంట పడకు" అంటూ ఒక నోట్ల కట్ట విసిరేశాడు కపిల్. నేను నదిలో మునిగిపోతున్నట్లు, నా పిల్లలు దీనంగా ఏడుస్తున్నట్లు అనిపించి పెద్దగా ఏడ్చాను నిద్రలోనే. "ఏయ్! ఏమైంది? ఎందుకేడుస్తున్నావ్?" అంటూ నిద్ర లేచి అడిగాడు విజయ్.

"ఏదో చెడ్డ కల వచ్చింది..."

"కల చెడ్డదైతేనేం? మంచిదైతేనేం? పిచ్చిదానా... నిద్రపో..." అంటూ అటు తిరిగి పడుకున్నాడు. విజయ్‌తో నా జీవితం ఎంత ఉన్నతమైందో నాకప్పుడే అర్థమైంది. ఆయన సాంగత్యంలో నిర్భయంగా, దర్జాగా ఎలా బతుకుతున్నానో నాకు తెలిసివచ్చింది. విజయ్ అండదండలు, పిల్లల ఉజ్వల భవిష్యత్తు నాకు ఊరట కల్గిస్తుందని అనుకున్నాను. అనవసరంగా కపిల్ గురించి ఆలోచించుకుని భ్రమలు పెంచుకున్నందుకు బాధపడ్డాను.

నాలుగు రోజుల పని మీద విజయ్ వాళ్ళ ఊరు వెళ్ళాడు. ఎప్పటి లాగానే కాపలాదారుడు బయట పడుకున్నాడు. వాడు బాగా తాగి వున్నాడు. ఆ స్థితి చూసి కపిల్ కూడా ఆ రాత్రికి ఇంట్లో ఉండిపోయాడు. నేను మింటూకి స్వెట్టర్ అల్లుతున్నాను. రాత్రి వెన్నెల తెల్లగా మెరుస్తోంది. పేపరు చదువుతూ, వెన్నెల సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ అనుకోకుండా కపిల్ నా చేతుల్లోని స్వెట్టర్ లాగేశాడు.

"ఏం మధూ! ఎందుకిలా అయ్యావ్?"

"ఏం లేదు... ఏం లేదు...." అంటూ మామూలుగా ఉండటానికి ప్రయత్నించాను.

"కాదు. ఏదో వుంది... చెప్పాలి..." అంటూ నా చేయి పట్టుకున్నాడు.

"వద్దు..." అన్నాను.

కపిల్ నన్ను తన బాహుబంధంలోకి తీసుకోవాలని ప్రయత్నించాడు. అతని కళ్ళ నిండా కోర్కె కొట్టొచ్చినట్టు కనపడుతోంది. వెంటనే "వద్దు... కుదరదు..." అంటూ అరిచాను. మొన్న మొన్నటి దాకా ఎవరి చూపుల కోసం, మాట కోసం, ప్రేమ కోసం పరితపించానో అతన్ని చూస్తేనే కంపరం వేస్తుందీనాడు. నా కళ్ళ వెంట నీళ్ళు సుళ్ళు తిరుగుతున్నాయి. "నో... నో... నేను వేశ్యను కాను... నేను ఎట్టి పరిస్థితుల్లోనూ మీ వెంట రాను... భగవంతుడి లాంటి నా భర్తను వదిలి రాలేను... అతనికి నేనీ శిక్ష విధించలేను..." నా శరీరం కోపంతో వణికిపోతోంది. కపిల్ ఆశ్చర్యంగా నా వైపు చూస్తున్నాడు.

"ప్లీజ్! దయచేసి నన్నొదిలి పొండి. నాకీ ఉపకారం చెయ్యండి. నేనీ అన్యాయం చేయలేను. మీరు తొందరగా ఇక్కడి నుండి వెళ్ళిపొండి...!" అంటూ దీనంగా ఏడుస్తూ అరిచాను. అంతే! కపిల్ తలుపులు తెరుచుకుని వెళ్ళిపోయాడు. హమ్మయ్య! భ్రమరం పాలుగాకుండా నా భర్తకు న్యాయం చేశాననుకుంటూ తృప్తిగా ఫీలయ్యాను.

❋


**న్యూఢిల్లీ....**

**ఆ అమ్మాయిని మృత్యువు తరుముతోంది,**

**ఇరవై నాలుగ్గంటల్లో మాఫియా తన పంజా విప్పింది. మరోవైపు డిఫెన్స్ వేట మొదలైంది.**

**హైద్రాబాద్...**

**ఆమెను చూసి మనసు పారేసుకున్నాడా యువకుడు.**

**తీరా ఆ అమ్మాయి ఆచూకీ తెలిసాక అతనికి తెలిసిన నిజం, అతడ్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.**

**ఆ క్షణం అతను తీసుకున్న నిర్ణయం ఏమిటి?**

**మీ అభిమాన రచయిత్రి**

**ముచ్చర్ల రజనీ శకుంతల సీరియల్**

# డింగ్ డాంగ్ బెల్

**త్వరలో ప్రారంభం!**